**దళితబంధు అడిగితే కేసులు పెడుతున్నారు**

ప్రజల స్వేచ్ఛను కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దళితబంధు డిమాండ్ చేస్తున్న వారిపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానిస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తోంది బీఆర్ఎస్ నేతలను కాదని... అంబేద్కర్ ను అని అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

**అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపు**

తమ పార్టీ ఎమ్మెల్యేలు, నేతల అరెస్టులకు నిరసనగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో, ఆపార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావును కూడా గృహనిర్బంధం చేశారు.

సూర్యాపేట | శనివారం | 7-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 302 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# తెలంగాణ తల్లి రూపం ఇదే...




- సగటు మహిళను దృష్టిలో పెట్టుకొని తయారు చేశామంటున్న ప్రభుత్వ వర్గాలు
- విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలి చిత్రీకరణ
- సచివాలయ ప్రాంగణానికి తరలించిన 17 అడుగుల విగ్రహం

హైదరాబాద్,డిసెంబర్6,(నిజం చెపుతాం) తెలంగాణ తల్లి విగ్రహం నమూనా బహిర్గతమైంది. ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను మార్చింది. అయితే ఈ విగ్రహం ఎలా ఉంటుందనే సస్పెన్స్ ఈరోజు వీడింది.బంగారు అంచుతో కూడిన పచ్చటి చీర, ఎరుపురంగు జాకెట్, నుదుటన తిలకంతో తెలంగాణ తల్లిని రూపొందించారు. తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులు ఉన్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలిని చిత్రీకరించారు.తెలంగాణ సగటు మహిళను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ తల్లిని రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గంగాధర్ ఈ చిత్రానికి రూపకల్పన చేశారు. ప్రముఖ శిల్పి రమణారెడ్డి బృందం కాంస్య విగ్రహాన్ని తయారు చేసింది. 17 అడుగుల ఈ విగ్రహాన్ని ఇప్పటికే సచివాలయ ప్రాంగణానికి తరలించారు.

# రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## విపత్తులు సంభవించినప్పుడు అత్యవసర సహాయం కోసం ప్రత్యేక దళం

- 2 వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్6,(నిజం చెపుతాం) ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హోంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి.జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్డీఆర్ఎఫ్ (ఎడీఆర్ఎఫ్) తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ క్రమంలో ఎస్డీఆర్ఎఫ్ (ఎస్డీఆర్ఎప్)ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.



# రానున్న మూడు రోజులు తెలంగాణలో తేలికపాటి వర్షాలు

- ఎలాంటి హెచ్చరికలు జారీ చేయని వాతావరణ శాఖ
- కొన్ని జిల్లాల్లో రేపు ఉదయం పొగమంచు ఏర్పడవచ్చని వెల్లడి
- వచ్చే వారం రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో మార్పు ఉండదన్న వాతావరణ శాఖ



హైదరాబాద్,డిసెంబర్6,(నిజం చెపుతాం) తెలంగాణలో రానున్న మూడు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అయితే ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు. నేడు రాష్ట్రంలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఆ తర్వాత రెండు రోజులు కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా రేపు ఉదయం పొగమంచు ఏర్పడే అవకాశముందని వెల్లడించింది.వచ్చే వారం రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని వెల్లడించింది.

# అత్యాధునిక పద్ధతుల్లో హుజుర్ నగర్.... బస్ స్టాండ్ నిర్మాణం చేపడుతాం

## - రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- మహిళల ఉచిత ప్రయాణం కోసం రూ. 4వేల కోట్ల నిధులు విడుదల
- హుజూర్ నగర్ బస్టాండ్ ను ఆధునీకరిస్తాం

హుజూర్ నగర్,డిసెంబర్6,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టాకా ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తున్నందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.. రవాణా శాఖ మంత్రిపొన్నాం ప్రభాకర్ మాట్లాడుతూఅత్యాధునిక పద్ధతుల్లో హుజుర్ నగర్ బస్ స్టాండ్ నిర్మాణం చేపడుతాంప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా హుజుర్ నగర్ బస్ స్టాండ్ ను తీర్చిదిద్దుతాం40ఏండ్ల క్రితం కట్టిన బస్ స్టాండ్ ను పునర్నిర్మాణం చేస్తాం అదనపు ప్లట్ పామ్, షాపింగ్ కాంప్లెక్స్, బస్ స్టాండ్ ముందు పెట్రోల్ బంక్ నిర్మాణాలను చేపడుతాం హుజుర్ నగర్ బస్ స్టాండ్ కు రోజుకు 170 బస్సులు వస్తున్నాయిమరిన్ని బస్సు సౌకర్యాలు పెంచేలా ప్రణాళికలు చేస్తాంఉచిత బస్ తో 60లక్షల మంది ప్రయాణం చేస్తుంటే వాటిలో మహిళలే 36లక్షల మంది ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు ఏడాది పాలనలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి కోటి, 16లక్షల మంది మహిళలు ప్రయాణం చేశారు..రూ.4వేల కోట్లు విడుదల చేసిందిభవిష్యత్ లో 116కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసిన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశాం10ఏండ్లలో ఒక్క కొత్త బస్సు లేదుకాంగ్రెస్ అధికారం వచ్చాక ఆర్టీసీ బస్సు లాభాల బాటలో పయనిస్తోంది. ఆర్టీసీ కార్మికుల సమస్యలు



పరిష్కరించంత్వరలోనే బస్ స్టాండ్ నిర్మాణా పనులను ప్రారంభిస్తాంబస్సుల రాకపోకలు ఇబ్బందులు లేకుండా 50ఏండ్ల వరకు ఇబ్బందులు లేకుండా అధునాతన పద్ధతులతో బస్ స్టాండ్ నిర్మాణం చేస్తాం మరియుఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మరియు ఆర్.బిసబ్ డివిజన్ కార్యాలయం శంకుస్థాపన చేశారు గోవిందపురం బ్రిడ్జిని శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో మంత్రిఉత్తంకుమార్ రెడ్డి మంత్రిపొన్న ప్రభాకర్ మంత్రి తు

# ఈ నెల 8న పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

## ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ కానున్న కేసీఆర్ సమావేశం ఉంటుందని వెల్లడించిన కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్6,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎల్లుండి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్నారు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం 1 గంటలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతారు. ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.

### ఏం విగ్రహమంటూ కేటీఆర్ ఆగ్రహం...

సచివాలయంలో ఏర్పాటు చేస్తోంది తెలంగాణ తల్లి విగ్రహమా? లేక కాంగ్రెస్ తల్లి విగ్రహమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని మండిపడ్డారు. నాలుగేళ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడే ఉంటుందన్నారు. అలాగే రాజీవ్ గాంధీ విగ్రహం ఎక్కడ ఉండాలో అక్కడికే పంపిస్తామన్నారు


# కేసీఆర్‌ను గౌరవిస్తేనే...

## రేవంత్ ను గౌరవిస్తాం: కేటీఆర్

డిసెంబర్6,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికి హద్దు, అదుపు లేకుండా పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ నుంచి నేర్చుకోవాల్సిన స్థితిలో తమ అధినేత కేసీఆర్ లేరని చెప్పారు. కేసీఆర్ ను రేవంత్ గౌరవిస్తేనే... రేవంత్ ను తాము గౌరవిస్తామని తెలిపారు. తెలంగాణ భవన్ లో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు సోనియాను బలిదేవత అన్న రేవంత్... ఇప్పుడు ఆమెను తెలంగాణ తల్లి అంటున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేసినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహ స్వరూపాన్ని ఎందుకు మార్చారని అడిగారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా గత ప్రభుత్వ నిర్ణయాలు మారిపోవాలా? అని ప్రశ్నించారు.

# ముందు చూపు వల్లే ఈ రంగంలో మేటిగా నిలిచాం... సీఎం చంద్రబాబు

- విశాఖలో డీప్ టెక్ సదస్సు
- ముఖ్య అతిథిగా ఏపీ సీఎం చంద్రబాబు
- 1996లో ఐటీ గురించి మాట్లాడానని వెల్లడి
- ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడుతున్నామని స్పష్టీకరణ
- నాలెడ్జ్ హబ్‌గా ఏపీని నిలపడమే లక్ష్యమని ఉద్ఘాటన




అమరావతి, డిసెంబర్6,(నిజం చెపుతాం) అత్యాధునిక సాంకేతికత%–%ఇన్నోవేషన్ అభివృద్ధికి దోహదం చేస్తాయని, ఈ విషయంలో ముందుండాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా నిలిపాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం నాడు గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫార్మేషన్ నేతృత్వంలో నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్' సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 'షేపింగ్ ది నెక్స్ట్ ఎరా ఆఫ్ గవర్నెన్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ఎలా అభివృద్ధి చేశామనేది వివరించారు.



# ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం

- దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాలు
- కేంద్ర క్యాబినెట్ ఆమోదం

దేశవ్యాప్తంగా కొత్తగా 85 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఇందులో ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేటాయించారు. రాష్ట్రంలో అనకాపల్లి, చిత్తూరు జిల్లా వలసపల్లె, సత్యసాయి జిల్లా పాలసముద్రం, గుంటూరు జిల్లా తాళ్లపల్లె, పల్నాడు జిల్లా రొంపిచెర్ల, కృష్ణా జిల్లా నందిగామ, ఏలూరు జిల్లా నూజివీడు, నంద్యాల జిల్లా డోన్ లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు పేరుంది.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి - ఘన నివాళులు అర్పించిన బి ఎల్ అర్



మిర్యాలగూడ డిసెంబర్ 6 (నిజం న్యూస్)

బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలో దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కాలినడక ప్రదర్శన చేసి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత చైతన్య మూర్తి మాత్రమే కాకుండా, న్యాయ శాస్త్రంలో గొప్ప పండితులు, పరిపాలన ధక్షకుడు, రచయితగా బహుముఖ ప్రజ్ఞావంతులు. దేశ భవిష్యత్‌కు ఆయన ఆలోచనలు, నిర్ణయాలు నేటికీ కీలకమైన మూలాధారం. అంబేద్కర్ ఆశయాలను సాధించడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం వహించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ అర్ బ్రదర్స్, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 68వ వర్ధంతి - బత్తుల లక్ష్మారెడ్డి, పొలగాని వెంకటేష్ గౌడ్ ఘన నివాళులు



మిర్యాలగూడ, డిసెంబర్ 6(నిజం న్యూస్)

భారత రాజ్యాంగ సృష్టికర్త, సమానత్వ స్ఫూర్తిని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలో ఘన నివాళులర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు పొలగాని వెంకటేష్ గౌడ్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, ఆయన అందించిన విశేష సేవలను పొలగాని వెంకటేష్ గౌడ్ గుర్తు చేశారు. "డాక్టర్ అంబేద్కర్ గారు న్యాయ సమానత్వం, సమాజంలో దళితుల హక్కుల కోసం చేసిన పోరాటం దేశానికి మాత్రమే కాక, ప్రపంచానికి ఆదర్శప్రాయమైనది. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన మేధస్సు, శ్రమ ప్రతి భారత పౌరుని హక్కులను రక్షించే అత్యుత్తమ దృశ్యంగా నిలిచింది" అని ఆయన అన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పలంగస్వామి



సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 6 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన గంటీల పద్మ అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు 5,000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సతీష్, కొన్రెడ్డి నరసింహ్మ,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్,జక్కలి యాదయ్య యాదవ్,పాక సత్యనారాయణ,ఉప్పల నాగరాజు,బైకని నరేందర్ యాదవ్, తదితరులు,పాల్గొన్నారు.

## కల్లా సైదమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం



వేములపల్లి డిసెంబర్ 6 (నిజం న్యూస్)

మొలకపట్నం గ్రామానికి చెందిన కల్లా సైదమ్మ గారు అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వేములపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతూ, ?5000 ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి తమ విధంగా తోడుగా నిలబడటానికి ప్రయత్నించడం మనుష్యత్వానికి అద్దం పట్టే కార్యమని ఆయన అన్నారు. గ్రామస్తులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి చేసిన ఈ మానవతా కృషిని ప్రశంసించారు.

## మిర్యాలగూడలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ర్యాలీ - ప్రముఖుల నివాళులు



మిర్యాలగూడ డిసెంబర్ 6 (నిజం న్యూస్)

మిర్యాలగూడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు దైద శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగుల సంఘం భాగస్వామ్యంతో అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం, మర్రి జోజి, డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, మచ్చ ఏడుకొండలు, అహ్మద్ ఖాన్, తరి ఎల్లయ్య, వెంకటేష్ మహారాజ్, బీఎస్పీ నాయకుడు గాలిబ్, మాదిగ పీపుల్స్ సొసైటీ అధ్యక్షుడు దైద సైదులు, మిడతపల్లి క్రాంతి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రామ్ నాగయ్య, పోలేపాక సురేందర్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, దైద రాందాస్, దైద రాజీవ్, మహంకాళి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైద సత్యం మాట్లాడుతూ, అంబేద్కర్ గారు భారత సమాజం కోసం చేసిన కృషిని ప్రస్తావించారు. ఆయన కుల వివక్ష నిర్మూలన, మహిళల హక్కుల సాధనకు కట్టుబడి, తన పదవిని కూడా వదులుకున్నట్లు వివరించారు. అంబేద్కర్ గారి ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు.

## రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా ఘన నివాళి



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్6, (నిజంచెపుతాం) :సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పాల లింగస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో లింగస్వామి మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరు చేసినయోధుడు,సమ సమాజం కోసం పోరాడిన ధీరుడు,ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం రచించిన న్యాయ కోవిదుడు భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని,ఆయన సేవలు వెలకట్టలేనివి అన్నారు.

ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఏపూరి సతీష్,మందుగుల బాలకృష్ణ నారాయణపురం మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ,మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్,నారాయణపురం గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల కృష్ణ,నోముల మాధవరెడ్డి,మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శంకరయ్య, తదితరులు,పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మద్దెలమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్6, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆరాధ్య దేవత అయినటువంటి శ్రీ శ్రీ మద్దెలమ్మ దేవస్థాన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు సురపెల్లి జనార్ధన్,ఉపాధ్యక్షులు దువ్వ అంజయ్య,కార్యదర్శి వంగరి రఘు,కోశాధికారి దోర్నాల బిక్షమయ్య,సభ్యులు సూరపల్లి వెంకటేశం (లవ్లీ),పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,సోలాపురం నారాయణ,విడం జనార్ధన్,దోర్నాల శ్రీను,సింగం కృష్ణ,పద్మశాలి కులస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

## ప్రజాపాలన ఉత్సవాలు మాకొద్దు.. 6 గ్యారంటీలే మాకు ముద్దు

ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

-సిపిఐ జిల్లా నాయకులు, మలిదశ ఉద్యమకారులు రెబ్బస్ రాములు




రామన్నపేట డిసెంబర్ 6 (నిజం చెపుతాం)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా పాలన ఉత్సవాలు ప్రజలకు అవసరం లేదని, అసెంబ్లీలో ఉద్యమకారులకు ప్రత్యేక ప్యాకేజీ బిల్లు పెట్టాలని సిపిఐ జిల్లా నాయకులు, మలిదశ ఉద్యమకారులు రెబ్బస్ రాములు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం రావడానికి 2000 సంవత్సరం నుండి 2014 వరకు పల్లె నుండి పట్టణాల వరకు తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, యువకులు, మేధావులు, కళాకారులు, మహిళలు, రైతులు అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఉద్యమకారులను గుర్తించలేదని రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి అంచలవారిగా ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఇప్పటివరకు తెలంగాణ గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి, నిధులు కూడా చేపట్టలేదని ఇవన్నీ చేసిన తర్వాతనే తెలంగాణలో ఉత్సవాలు జరిపితే బావుంటుందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రతి ఒక్కటి నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

చింతపల్లి డిసెంబర్ 06 నిజం చెపుతాం.



మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు విగ్రహానికి నివాళు లర్పిస్తూ పూలమాల వేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కుర్మేటి వెంకటరమణ మాట్లాడుతూ అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన యోధుడు తమ సమాజం కోసం పోరాడిన దీరుడు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగం రచించిన న్యాయ కోవిదుడు భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హనీ ఆయన సేవలు వెరికట్టలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కుర్మేటి రామకృష్ణ,కంబాలపల్లి గణేష్,కుర్మేటి అభిలాష్,కుర్మేటి శివ,గాదరి జంగయ్య,పెంటమళ్ళ జంగయ్య,సంజీవ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెూంగార్డ్ రఖీబ్ కి కానిస్టేబుల్ డే సందర్భంగా సన్మానం



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్6, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాఖీ వృత్తిరీత్యా హెూంగార్డ్ ఇతనికి శాలువాతో సన్మానం చేశారు రహీమ్ షరీఫ్,ముస్లిం నాయకులు. ఈ కార్యక్రమంలో,రహీం షరీఫ్,

ఈసా ఖాన్,ఆశం,వార్డు నెంబర్ అడ్డు, వాజిత్,ఇసుబ్ భాయ్,అష్ఫు,నిజం భాయ్,షేక్ ఫలిజ్,తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కాటం రాములు మరణం గులాబీ పార్టీకి తీరని లోటు



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 6, (నిజంచెపుతాం):బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నారాయణపూర్ కాటం రాములు నా ఆరోగ్యంతో చనిపోయారు .వారి కుటుంబాన్ని పరామర్శించి పూలమాలవేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ్మ,మండల ఉపాధ్యక్షులు నల్పరాజు నరసింహ,మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి,మాజీ ఎంపీటీసీ ఈసం యాదయ్య,గామ శాఖ అధ్యక్షులు వీరమల జంగయ్య,కట్టెల మల్లేష్ నరపరాజు స్వామి,కత్యాల సత్తయ్య, మొగిలిపాక వెంకటయ్య,తదితరులు, పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్



మునుగోడు నవంబర్ 06 (నిజం న్యూస్): మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి గుడి నిర్మాణానికి తమ వంతుగా రూ. 20,000/- ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ధర్మయ్య, జీడిమెట్ల శీను, జీడిమెట్ల చంద్రయ్య, జీడిమెట్ల ముత్తయ్య, చింతల లింగయ్య, జగన్, జీడిమెట్ల స్వామి, మేడి కరుణాకర్ చింతల శ్రీను ,అశోక్ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి




వలిగొండ డిసెంబర్ 6 (నిజం చెపుతాం)

మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన నిఘంటువు, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ సూచించిన బాటలోనే నడుచుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెల్లినప్పుడే ఆయనకు నిజమైన ఘన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మామిళ్ల రత్నయ్య, జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదయ్య, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్ కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులు కట్ట సురేష్, వలమల్ల బిక్షపతి, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెర్ల రామచందర్, బేడ బుడగ జంగాల జిల్లా నాయకులు ముత్తు, గుర్నాథ్ పల్లి గ్రామ అధ్యక్షులు జక్క స్వామి, మొగిలిపాక గ్రామ అధ్యక్షులు చలిచీమల నరసింహ, నాయకులు కట్ట దానయ్య, వీసం రాజు, మామిండ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.అర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బీసీ నేత లింగంగౌడ్ పిలుపు



మిర్యాలగూడ డిసెంబర్ 6 (నిజం న్యూస్)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు. మహనీయుని 68వ వర్ధంతి సందర్భంగా ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పంచారు. ఈ సంద ర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికై తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడని అన్నారు. ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహెూన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు,మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మ నాయక్ పాల్గొన్నారు

## రాష్ట్ర కబడ్డీ పోటీలకు ఎన్నికైన ఆలేరు విద్యార్థులు



ఆలేరు డిసెంబర్ 6 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఫ్రెండ్స్ క్లబ్ లో డిసెంబర్ 1వ తేదీన జిల్లా స్థాయి మహిళా కబడ్డీ సెలక్షన్స్ లో నిర్వహించారు.ఈ కబడ్డీ సెలక్షన్స్ లో విద్యార్థినీలు కటకం భార్గవి,పేరుమల్ల రేచల్ 8వ తరగతి నుండి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.డిసెంబర్ 7 నుండి 10 తారీఖు వరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డి క్రీడా పోటీలలో పాల్గొంటారనీ పీ.డీ. పూల నాగయ్య తెలిపారు.ఎన్నికైన వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 317 జీవోపై వినతి - బంజారా ఉద్యోగుల సంఘం

మిర్యాలగూడ డిసెంబర్ 6 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి

మిర్యాలగూడలో శుక్రవారం బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో 317 జీవో కారణంగా నష్టపోయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ, "గత ప్రభుత్వం తీసుకువచ్చిన 317 జీవోతో నష్టపోయిన ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా ఇతర జిల్లాలలో మానసిక ఒత్తిడికి గురై మృతి చెందారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఉద్యోగులను వారి సొంత జిల్లాలకు తిరిగి పంపించాలి" అని విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసిన ఆరేళ్ల సైదులు



మునుగోడు నవంబర్ 06 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని ఒకటో వార్డు కి చెందిన మేకల అనిల్ కొంతకాలం నుండి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతుండగా ఇట్టి విషయం తెలుసుకున్న ఆరెళ్ళ సైదులు స్పందించి వారి కుటుంబానికి 5000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాడు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, దుబ్బ రవి, పందుల ఉదయ్, దుబ్బ ప్రభాకర్, పందుల లక్ష్మణ్, రావిరాల కుమారస్వామి, దొమ్మాటి లింగస్వామి, దుబ్బ ముత్యాలు, వనం సైదులు, మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## తూర్పు రమేష్ కు అభినందనలు తెలిపిన బైరి విశ్వనాథం గౌడ్



ఆలేరు డిసెంబర్ 6 (నిజం చెపుతాం)

సమాజంలో జరుగుతున్న అన్యాయలపై ప్రశ్నిస్తూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే తూర్పు రమేష్ యొక్క సేవ భావాన్ని సమాజం పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తించి తూర్పు రమేష్ కు ఆల్ ఇండియా బీసీ, ఎస్సి, ఎస్.టి మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందచేసినా అల్ ఇండియా బి.సి.,ఎస్సి,ఎస్.టి మైనారిటీ సంక్షేమ సంఘము అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్.ఈసందర్బంగా తూర్పు రమేష్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పగించిన ఆల్ ఇండియా బి.సి.,ఎస్సి,ఎస్.టి మైనారిటీ సంక్షేమ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తేలుపుతున్నాను.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నీతి నిజాయతీగా పని చేస్తానని తెలియచేశారు.రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా తూర్పు రమేష్ నియామకం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు రిజర్వేషన్లను పెంచాలని జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యదర్శి నీరజ ని కలిసిన బీసీ నేత లింగంగౌడ్



మిర్యాలగూడ డిసెంబర్ 6 (నిజం న్యూస్)

న్యూ ఢిల్లీలోని జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యదర్శి నీరజ గారిని కలిసి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్న పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే అగ్ర కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా అట్రాసిటీ చట్టం ఉండాలని ఈమధ్య కాలంలో బీసీ కులాలను కులవృత్తులను కించపరుస్తూ మాట్లాడుతున్నారని అందువల్ల బీసీలకు కూడా రక్షణ చట్టం (అట్రాసిటీ) తీసుకురావాల్సిన అవసరం ఉంది. కార్యక్రమంలో బిసి యువజన సంఘం నాయకులు ఈడిగ శ్రీనివాస్, నరసింహ పాల్గొన్నారు.

## జిల్లా చరిత్రలో నిలిచిపోయే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



మిర్యాలగూడ డిసెంబర్ 6 (నిజం న్యూస్)

దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు.ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) స్వాగతం స్వీకరించారు.పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంముఖ్యమంత్రి యూనిట్-2 ద్వారా విద్యుదుత్పత్తిని ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ,"తెలంగాణ ప్రజలందరూ విజయోత్సవాలు జరుపుకుంటున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయంతో ముందుకు సాగుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ సిద్ధాంతాలను అనుసరించి ఒక సంవత్సర కాలం పాలన సాగించింది."మరో నాలుగు సంవత్సరాలు ఇదే పద్ధతిలో కొనసాగించనున్నామని తెలియజేశారు."యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రారంభం జిల్లాకు గర్వకారణం, ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు."అనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నీటిని విడుదల చేయనున్నారు.ఇరిగేషన్, విద్యుత్ రంగాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్యమైన అభివృద్ధి సాధించిందని చెప్పారు.తదనంతరం సూర్య తేజ రైస్ మిల్ ప్రారంభోత్సవంలో మంత్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన గొంగిడి సునీత



ఆలేరు డిసెంబర్ 6 (నిజం చెపుతాం)

డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వెసి ఘననివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వారి తో పాటు ఆలేరు మున్సిపల్ చేర్మెన్ వస్పరి శంకరయ్య,బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ గౌడ్,కౌన్సిలర్ బేతి రాములు,సీనియర్ నాయకులు చింతకింది మురళి,ఆడెపు బాలస్వామి,మోర్తల రమణ రెడ్డి,పాసికంటి శ్రీనివాస్,పత్తి వెంకటేష్,సరాబ్ సంతోష్,దయ్యాల సంపత్,బెదరకోట దుర్గేష్,ఆలేటి అజయ్,ఎలగందుల వెంకటేష్,ఎండీ ఫయాజ్,కోనాపురం నాగరాజు,ఎండీ గోరెమీయ్య,అరిగే చంద్రశేఖర్,ఎలుగాల నరేష్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలు స్వేచ్ఛగా వారి హక్కులను పొందుతున్నారంటే ఆయన చేసిన కృషి ఫలితంగానే.....తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళ కార్యదర్శి బంటు కవిత.



మిర్యాలగూడ డిసెంబర్ 6 (నిజం న్యూస్)

భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ,వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గణేష్ కూరగాయల మార్కెట్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత మాట్లాడుతూ......బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై అలాగే ప్రపంచంలో ఏ దేశంలో

లేని విధంగా కుల,మత,ప్రాంత,లింగ,భాష,రంగు,రూపం అనే భేదాలు లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 12 నుండి 35 వరకు దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కలిగే విధంగా రూపకల్పన చేసిన గొప్ప మేధావి అయనని అలాగే ఇప్పుడున్న సమాజంలో స్త్రీలు స్వేచ్ఛగా వారి హక్కులను పొందుతున్నారంటే ఆయన చేసిన కృషి ఫలితంగానే అని తెలియజేయడం జరిగింది.ఆయన భారత దేశంలో జన్మించడం భారతీయులకు గొప్ప వరమని తెలియజేస్తూ... అయన దూర దృష్టతో అలుపెరగని మేధా సంపతితో తన కలాన్నే ఆయుధంగా మార్చుకొని తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి అనగారిన ప్రజలతో పాటుగా దేశంలోని ప్రజలందరి అభ్యున్నతకై కృషి చేసిన గొప్ప మేధావని మరలా అలాంటి మహోన్నతరమైన వ్యక్తులను చూడడం ఈ ప్రపంచంలో చాలా అరుదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం కార్యదర్శి బంటు కవిత,మాల మహానాడు సంఘం ధనమ్మ,ఉమా,వింజమూరు,లలిత తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు సాధించడమే నిజమైన నివాళి

బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్6, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో భారతరత్న,భారత స్వాతంత్ర సమరయోధులు,భారత రాజ్యాంగ నిర్మాత,దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ బిక్షం మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలనా కొనసాగడానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, వర్గాలకు రిజర్వేషన్ చేకూరి తద్వారా అన్ని రంగాల్లో ముందుకు పోవటానికి కారకులయ్యారని అంత గొప్ప మహనీయుని ఆశలను సిద్ధాంతాలను పునికి పుచ్చుకొని నేటి యువత, ప్రజలు,ముందుకు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్,పత్రికా విలేఖరి మందుగుల సాయికిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ.

తుర్కపల్లి, డిసెంబర్ 06(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో కొక్కొండ రాహుల్ గౌడ్ కన్నె స్వామి గృహంలో సీత నరసింహ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అమ్మవారి పూజ, అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు నిర్వహించి అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామస్మరణతో మారుమోగించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, తిప్పారం నాగేష్, ప్రత్తిపాటి ఆనంద్, పుట్ట ఆంజనేయులు, కట్కూరి రాజు , మడిగే వెంకటస్వామి, ఉప్పు పెద్దిరాజు, పల్లె నరేష్, కూరెళ్ళ సందీప్, సాగర్ల పరమేష్ ,పాముల బాలకృష్ణ, వేముల మల్లేష్ ,లింగాల నరసింహ, సుంకి శివ, పో రెడ్డి శ్రీను, బాలకృష్ణ, రాసాల ఐలేష్, గంగరబోయిన కార్తీక్ ,వంగాల ఉదయ్, ఆదిమూలం రాజేష్, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన...



-బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 06(నిజం చెపుతాం)

భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో భరత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ...అణగారిన పీడిత ప్రజల జీవితాలను మార్చడానికి తన కుటుంబాన్ని తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా కృషి చేసిన మహనీయుడు భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని అన్నారు.లొంగని ఆత్మగౌరవ పోరాటం తాకట్టు పడని తిరుగుబాటు అనితర సాధ్యమైన మహొత్తర త్యాగం కోట్లాది గుడిసెల్లో నిరంతరం వెలిగే జ్ఞాన దీపం బి.ఆర్ అంబేద్కర్ గారు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి గంజి సందీప్,పండుగ కిరణ్, ఎస్.కె యాకూబ్,ఎస్.కె హైమద్,ఉడుత రాజు, ఎడ్ల వెంకటేష్,పల్లెపాటి హరిశంకర్,పల్లెపాటి స్వామి,పల్లెపాటి బాలరాజ్,రాంపల్లి సుధాకర్ తాజ్పూర్ గ్రామ ప్రజలు తదితరులు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ నెల 7వ తేదీన సుబ్రహ్మణ్య షష్టి,డిసెంబర్ 20వ తేదీన పల్లి వేట మహొత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబరు 06(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవస్థాపక చైర్మన్ అధ్యక్షతన మీడియా సమావేశన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ...డిసెంబర్ 7వ తేదీన సుబ్రహ్మణ్య షష్టి,డిసెంబర్ 20వ తేదీన పల్లి వేట మహొత్సవం మరియు, డిసెంబర్ 21వ తేదిన పంబ ఆరట్టు మహొత్సవంను అంబారి ఊరేగింపు ద్వారా పురవీధుల గుండా భువనగిరి పెద్ద చెరువులో అఖండనవాభిషేకాలు ఘనంగా నిర్వహించబడును, ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్,ప్రచార కార్యదర్శి పాలకుర్తి వేణుమాధవ్ ఉపాధ్యక్షులు చింత రవి, ఎంపల్ల బుచ్చిరెడ్డి, సభ్యులు పోకల సోమన్న,జీడిగం లక్ష్మయ్య,సుగ్గుల చంద్రశేఖర్,పోల శ్రీనివాస్,బచ్చు నరేందర్ మంచాల రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కు కృషి చేయాలి

**బోయ రామ్ చందర్**

చౌటుప్పల్ డిసెంబర్ 6(నిజం చెపుతాం) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామ్ చందర్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమావేశ మందిరం లో ఏమ్మార్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఎన్నో అవమానాలు, అసమానతలు, అంటరాని తనం ఎదుర్కొని,తన జీవితాన్ని త్యాగం చేసి ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగం రాసి భారత దేశంలో ని దళిత,బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు స్వేచ్ఛ, హక్కులు సాధించి పెట్టిన మహొన్నత మైన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు ఊదరి వెంకటేష్ మహాజన్, నాయకులు చింతల సాయిలు,మాజీ ఎంపీటీసి బోయ ఇందిర సంజీవ, ఊదరి నర్సింహా,ఎర్ర శంకర్,కట్టెల లింగస్వామి,ఆరుట్ల లింగస్వామి,బర్రె సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడ బిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన సుంకె ప్రసాద్



యాదగిరిగుట్ట,డిసెంబర్6(నిజంచెపుతాం) మండలంలో ని సాదువెల్లి గ్రామానికి చెందిన ఓ పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి కాంగ్రెస్ నాయకుడు సుంకె ప్రసాద్ చేయూతనందించారు. గోలి ఉమ-రామరాజు దంపతుల కుమార్తె సౌజన్య వివాహం శుక్రవారం జరిగింది. ఖర్చుల నిమిత్తం రూ. 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డొంకెన బాలరాజు గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి



కోదాడ న్యూస్ డిసెంబర్ 06, ( నిజం చెపుతాం )

కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో, అంబేద్కర్ వర్ధంతి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు పడిశాల రఘు అధ్యక్షతన కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిడమర్తి గాంధీ, పూర్ణచంద్రరావు,గంధం వెంకట్, శ్రీకాంత్ నాగరాజు, గోపాలకృష్ణ, చీమ చంద్ర శేఖర్, సత్యరాజు, గోపి, సురేష్, బుచ్చిరాములు, నజీరులు, శ్రీహరి, నరేష్, సైదులు, రవి, శ్రీకాంత్, శివ, గురునాథం, పవన్, వీరబాబు.. తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి



కోదాడ న్యూస్ డిసెంబర్ 06, ( నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోదాడ కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి హద్స రాణి మేడం అన్నారు. బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని శు క్రవారం కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి అధ్యాపకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలకు సామాజిక, రాజకీయ న్యాయం తో పాటు అందరికీ విద్యా, ఉపాధి అవకాశాలు అందించేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని మనకు మన అందించి ఒక గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థకు బాటలు వేసిన గొప్ప న్యాయ శాస్త్రవేత్త అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు బి.సైదిరెడ్డి, నిర్మల కుమారి, శ్రీలత, సత్యవాణి, పిడి ఫ్రాన్సిస్, లైబ్రేరియన్ మాతంగి యాకోబు, పల్లపాటి సైదులు,సైదమ్మ, ఎస్ఎం రఫీ, కేలోతు సైదులు, టి రాజు, సుమలత,ఆకుల రాజు, జి ఎల్ ఎన్ రెడ్డి, సూపరిండెంట్ యాదమ్మ, అధ్యాపకేతర సిబ్బంది బాలరాజు, ఇస్మాయిల్, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె




చిలుకూరు డిసెంబర్ 6 నిజం చెప్పుతాం:

రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శు క్రవారం మండల విద్యాధికారి గురవయ్యకు సమ్మె నోటీసు ఇచ్చి నిరసనను తెలియజేశారు. నేటి నుండి మూడు రోజులపాటు నిరసన కార్యక్రమాలను పాటిస్తామని అనంతరము మా డిమాండ్లను ప్రభుత్వము తీర్చకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని చిలుకూరు ఉద్యోగ సంఘాలు తెలియజేశాయి. సమగ్ర శిక్షణ రెగ్యులరైజ్ చేసి స్కేలు చెల్లించాలని ప్రతి ఉద్యోగికి జీవిత బీమా ఆరోగ్య భీమా కల్పించాలని వారి డిమాండ్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేజ రెడ్డి స్పందన విజయనిర్మల కవిత రాధా ఝాన్సీ రాణి సుమలత మల్లె పంగు శ్రీనివాసరావు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి



కోదాడ న్యూస్ డిసెంబర్ 06 ( నిజం చెపుతాం )

కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షుడు అన్నేపాక కోటేశ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రవణ్ డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా బెజవాడ శిరీష శ్రవణ్ మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, పేదవర్గాల భాగ్య విధాత అని, యావత్ భరతజాతి స్ఫూర్తి ప్రదాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని , ఎందుకంటే డా.అంబేద్కర్ భారత ప్రజలందరూ సమానత్వంతో సార్వభౌమత్వంతో జీవించటానికి పోరాటాలు చేసి భారత రాజ్యాంగాన్ని రచించి భారతీయులందరూ సమానులే అని భిన్నత్వంలో ఏకత్వాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడు , సమీకరించు బోధించు పోరాడు అని మాటలు చెప్పినా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత ప్రజలందరిలో పోరాట ప్రతిమను నింపారని, అందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి అంబేద్కర్ ఆశయసాధనలో తెలంగాణ ప్రభుత్వాన్ని ముందుకు నడిపించారని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షులు అన్నెపాక కోటేశ్వరరావు మరియు బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు ఇంచార్జ్ గంధం శ్రీను, ఉపాధ్యక్షులు కుడుముల రవి, మహిళా అధ్యక్షురాలు ముండ్లపాటి మాణిక్యం, రాయల తరుణ్ , గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖలో సమగ్ర శిక్ష లో కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల కు ఉద్యోగ భద్రత కల్పించాలి



సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

పెన్ పహాడ్ డిసెంబర్ 6 నిజం చెప్తా%శీ

సమగ్ర శిక్షఉద్యోగుల అందరికీ కనీస వేతన స్కే లు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మద్దతు తెలుపుతూ మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కనీస వేతనం స్కేలు అమలు చేయాలని ప్రతి ఉద్యోగి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యం కల్పించాలని విద్యాశాఖ నియామకాలలో వెయి టేజి కల్పించాలి 61 సంవత్సరం నీడి పదవి వివరణ చెందినవారికి రిటైర్డ్ బెనిఫిట్ 20 లక్షలు కల్పించాలని వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఉద్యోగులు. షేక్ సయ్యద్. పిడిపోలు సుదర్శన్. ఉప్పలయ్య. భాగ్యలక్ష్మి. సునీత. తిరుపతమ్మ .శ్రీలక్ష్మి .సంధ్యారాణి. సాహితీ .అమృత .జానకమ్మ తదితరులు పాల్గొన్నారు

## నేడు భారత రాజ్యాంగ నిర్మాత. బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



హుజూర్ నగర్ డిసెంబర్ 6 నిజం చెపుతాం

తిలక్ నగర్ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారుభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ (68 వ) వర్ధంతి వేడుకలు హుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ మరియు అధ్యక్షులు కోలపూడి యోహాన్ గారి ఆధ్వర్యంలో మౌనం పాటించి పూలమాలలు వేసి జోహార్లు తెలియజేసి ఘనంగా నిర్వహించారు.!! అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు అంటరానితనాన్ని అహింసను పారద్రోలి ప్రతి ఒక్కరికి చదువుకునీ పరిపాలించే హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచారని దళిత గిరిజన బహుజన మైనారిటీ ప్రతి పౌరుడు ఓటు వేసే విధంగా ప్రజా పాలన పోటీలలో అన్ని వర్గాలతో సమాన హక్కులను స్త్రీలను సైతం సమాజంలో గౌరవించేలా రిజర్వేషన్లు పొందుపరిచారని తన తుది శ్వాస వరకు అణగారిన వర్గాల హక్కుల కొరకు పోరాడి వీర మరణం చెందాడని ఆ మహానుభావుడి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తితో తీసుకోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారుకమిటీ సభ్యులు కుడితొట్టి ఇర్మియా. మామిడి ఇమ్మానుయేలు. కోలపూడి ఏసురత్నం. కోల్లపూడి డేవిడ్. లచ్చుమల్ల నాగేశ్వరరావు. మాదా ఏసు. కోల్లపూడి కాంతాయ. మామిడి బెంజిమెన్. కోల్లపూడి రాజారత్నం. కోల్లపూడి ప్రవీణ్. నూకతోటి ప్రమోద్. లక్మల్ల హరీష్. కోల్లపూడి రవి రమేష్. కోల్లపూడి ఇస్సాక్. కోలపూడి సతీష్. దగ్గుపాటి సతీష్. కోలపూడి దినేష్. మామిడి కోటేశ్వరరావు. చింతమల్ల ప్రసాద్. కోల్లపూడి కమలాకర్. గోలి రాజు. మామిడి ఇజ్రాయిల్. కుదుతొట్టి ఏసు. కులుకులపల్లి సుధాకర్. మహిళలు. కోలపూడి పద్మ. మామిడి నేలవేణి. కోలపూడి బాయమ్మ. సాధనాల నిర్మల. కోల్లపూడి శ్రీవిద్య. కోలపూడి సూరమ్మ. మాదాక రూపమ్మ. కోలపూడి మరియమ్మ. కోల్లపూడి కమల. కుదుతొట్టి కమల. కుడుతొట్టి భాగ్యమ్మ. మామిడి పద్మ. కోలపూడి పప్పీ. జీవమా. అపరింజమ్మ. బాయ్ అమ్మ. భాగ్యమ్మ. సునంద. సుగుణ. వినోద. జ్యోతి. విజయ రాణి. జ్ఞానమ్మ. సువార్త.. 100 కి పైగా తిలక్నగర్ ప్రజలు పాల్గొని నివాళు లర్పించారు

## తుంగతుర్తిలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుతుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 6 నిజం చెపుతాం భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు శు క్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గొట్టిపర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు.ఈరోజు గొట్టిపర్తి గ్రామం లో లిలిడా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా అరుంధతి యువజన సంఘ%శీ% లిఆధ్వర్యంలో అయన విగ్రహనికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ ,మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్ నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకల వెంకన్న, సింగ్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుమ్మడి వెల్లి సోమయ్య, సీనియర్ వార్డు సభ్యులు కోతి యాకన్నా, జలగం పరశురాములు చింతకుంట్ల సైదులు, జలగం శ్రీను, జిలకర శ్రీనివాస్, ఆటో యూనియన్ అధ్యక్షులు చీకటి యాకయ్య, బీసీ నాయకులు కుంచం రామ్మూర్తి, అందే పరుశురాం, చింతకుంట్ల రాజు, చింతకుంట్ల శ్రీను చింతకుంట్ల బిక్షం , నిమ్మల కృష్ణ యాప్ పాషా అశోక్ అరుంధతి యువజన సంఘం సభ్యులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వశిష్ట ఎలక్ట్రిక్ మోటార్ వెహికల్స్ ప్రారంభోత్సవం



కాలుష్య నివారణకు ఎలక్ట్రికల్ వెహికల్స్ మేలు చేస్తాయి-

ఎలక్ట్రికల్ వెహికల్స్ కు రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయించిన ప్రభుత్వం-

ఎలక్ట్రికల్ వెహికల్స్ వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి-

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి-

కోదాడ, డిసెంబర్ 06(నిజం చెపుతాం)

ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ వెహికల్స్ ను కొనుగోలు చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో బైపాస్ సమీపంలో అక్కి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వశిష్ట మోటార్స్ ఈవీ బైక్ షోరూంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎలక్ట్రికల్ బైక్స్ కొనుగోలు చేసే వాహనదారుల కోసం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను రద్దు చేసింది అన్నారు ప్రభుత్వం కల్పించిన రాయితీలను ఈవి వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యత కలిగిన ఎలక్ట్రికల్ వెహికల్స్ ను విక్రయించి వశిష్ట మోటార్స్ పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,నాయకులు చేపల భాస్కర్వశిష్ట మోటార్స్ షోరూం యజమాని అక్కి కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ లో పలుఅభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రులు



హుజూర్ నగర్ డిసెంబర్ 6 నిజం చెపుతాం

రవాణా శాఖ మంత్రిపొన్నాం ప్రభాకర్ మాట్లాడుతూ

అత్యాధునిక పద్ధతుల్లో హుజూర్ నగర్ బస్ స్టాండ్ నిర్మాణం చేపడుతాం ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా హుజుర్ నగర్ బస్ స్టాండ్ ను తీర్చిదిద్దుతాం40ఏండ్ల క్రితం కట్టిన బస్ స్టాండ్ ను పునర్నిర్మాణం చేస్తాం అదనపు ప్లట్ పామ్, షాపింగ్ కాంప్లెక్స్, బస్ స్టాండ్ ముందు పెట్రోల్ బంక్ నిర్మాణాలను చేపడుతాం హుజుర్ నగర్ బస్ స్టాండ్ కు రోజుకు 170 బస్సులు వస్తున్నాయిమరిన్ని బస్సు సౌకర్యాలు పెంచేలా ప్రణాళికలు చేస్తాంఉచిత బస్ తో 60లక్షల మంది ప్రయాణం చేస్తుంటే వాటిలో మహిళలే 36లక్షల మంది ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు ఏడాది పాలనలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి కోటి, 16లక్షల మంది మహిళలు ప్రయాణం చేశారు..రూ.4వేల కోట్లు విడుదల చేసిందిభవిష్యత్ లో 116కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసిన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశాం10ఏండ్లలో ఒక్క కొత్త బస్సు లేదుకాంగ్రెస్ అధికారం వచ్చాక ఆర్టీసీ బస్సు లాభాల బాటలో పయనిస్తోంది.ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించం

త్వరలోనే బస్ స్టాండ్ నిర్మాణా పనులను ప్రారంభిస్తాం

బస్సుల రాకపోకలు ఇబ్బందులు లేకుండా 50ఏండ్ల వరకు ఇబ్బందులు లేకుండా అధునాతన పద్ధతులతో బస్ స్టాండ్ నిర్మాణం చేస్తాం మరియుఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మరియు ఆర్.బిసబ్ డివిజన్ కార్యాలయం శంకుస్థాపన చేశారు గోవిందపురం బ్రిడ్జిని శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో మంత్రిఉత్తంకుమార్ రెడ్డి మంత్రిపొన్న ప్రభాకర్ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

హుజూర్ నగర్ డిసెంబర్ 6 నిజం చెపుతాం సామాజిక అభివృద్ధిలో నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు అమరవరం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి షేక్ సైదాబీ గారికి ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎన్ఓ శ్రీనివాస్ రెడ్డి ఆప్ చైర్మన్ వజ్రమ్మ స్థానిక మాజీ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి తో కలిసి పాల్గొన్నా మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాభివృద్ధి తో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే శ్రీనివాస్ రెడ్డి అమరవరం పాఠశాలకు లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీగా మరియు రోటరీ క్లబ్ ద్వారా అమరవరం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సైకిల్స్ ఇప్పించడం తో పాటు విద్యార్థిని విద్యార్థుల కోసం పాఠశాలలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శానం గోవర్ధన్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు జహుర్ ఆలం ఉపాధ్యాయులు బి విజయ్ కుమార్ కే పురుషోత్తం రావు ఎం సోమశేఖర్ ఆర్ నాగరాజు లింగయ్య అనిత విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## ప్రజాపాలన-ప్రజా విజయోత్సవములు సందర్భంగా ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలనిదేవాదాయ ధర్మాదాయశాఖ

హుజూర్ నగర్ డిసెంబర్ 6 నిజం చెపుతాం ఆధ్వర్యంలో శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ఉదయం 10 గంటలకు గోపుజ కార్యక్రమం జరిగినది,ఈ కార్యక్రమంలో:- ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు జనిగల శ్రీనివాస్ గౌడ్, యరగానీ పూర్ణ, అనసూర్యమ్మ, అన్నపూర్ణ, సక్కుబాయమ్మ, ఆలయ సిబ్బంది, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

## గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కడారు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా సంద్ర శివ ఎన్నిక

గరిడేపల్లి డిసెంబర్ 6 నిజం చెపుతాం: గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కడారు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా స%శీ%ద్ర శివ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని అధ్యక్ష కార్యదర్శుల ను ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధి పత్రికలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరు వేయడంలో పత్రికల పాత్ర కీలకం అన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు




తొర్రూరు డిసెంబర్ 06 (నిజం చెప్పుతాం) ఈ రోజు తొర్రూర్ మండలం ఎంఈఓ బుచ్చయ్య కి అల్ వింగ్స్ తరుపున సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది,6వ తేదీ,7వ తేదీలలో రిలే దీక్షలు జిల్లాలో జరుగుతున్నాయి ఆ రెండు రోజుల్లో ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే 9వ తేదీ నుండి నిరవధిక సమ్మె కి వెళ్తాము. నోటీసు ఇవ్వడం జరిగింది.. మల్లేష్ కల్పన రమేష్ రవి నాగరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ఆర్టీసీ డిపో నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం

(నిజం చెపుతాం) రామగుండం డిసెంబర్ 6.గోదావరిఖని డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు ఈ మార్గశిర మాసంలో.. పౌర్ణమి సందర్భంగా, అరుణాచలేశ్వరుని దర్శనానికి డిసెంబర్ 13 వ తారీకు మధ్యాహ్నం మూడు గంటలకు ఏర్పాటు చేయబడినది. కావున ఈ సదాకాశాన్ని వినియోగించుకొని, మహాశివుని కృపకు పాత్రులవ్వాలని ఆశిస్తున్నాం. ఒక్కరికి చార్జీ 4,850 రూ. ముందస్తు..ఆరక్షణ కలదు,సర్వీస్ నెంబరు 69999. మరింత సమాచారం కొరకు 7382847316, 7382847427 నంబర్లను అన్ సంప్రదించండి.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో హోమ్ గార్డ్ రైసింగ్ డే వేడుకలు

### - జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేక.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హోంగార్డ్ రైసింగ్ డే వేడుకల్లో శుక్రవారం జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ , పాల్గొని కేక్ కట్ చేసి హోంగార్డులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హోంగార్డులు స్వతంత్ర భారతదేశంలో స్వచ్ఛంద సంస్థగా 1946 డిసెంబర్ 6వ తేదీన ఏర్పాటు చేసింది భారత ప్రభుత్వం. కావున ప్రతి సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన హోంగార్డు రైజింగ్ డే గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా హోంగార్డులుసమయానసారంగా విధులకు హాజరవుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా పనిచేస్తున్నారని తెలిపారు. అన్ని క్లిష్టతరమైన బందోబస్తులు, శాంతి భద్రతల పరిరక్షణలో నిర్వహించే పోలీసుల అన్ని విభాగాల్లో హోంగార్డుల సైతం తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా పాటిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, ఆర్.ఐ(హోమ్ గార్డ్) భాస్కర్, ఆర్.ఐ(వెల్ఫేర్) నాగేశ్వరావు, హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు

## అయ్యప్ప మాలదరి రక్త దానం




ఇల్లంతకుంట డిసెంబర్ 6(నిజం చెపుతాం)న్యూమోనియా బాధితుడికి సకాలంలో %ూా% నెగటివ్ రక్తం అందజేత.కరీ%శీ%నగర్ జిల్లా కేంద్రానికి చెందిన మధుసూదన్(38) న్యూమోనియా వ్యాధితో ఓ వైద్యశాలలో చికిత్స పొందుతుండడంతో వారికి అత్యవసరంగా %ూా% నెగటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో •వారి కుటుంబ సభ్యులు కుమారు ను సంప్రదించడంతో కరీమ్నరు జిల్లా కేంద్రానికి చెందిన రక్తదాత వెంటనే స్పందించి %ూా%నెగటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా కుమారు మాట్లాడుతూ రక్తదాత దర్మ గతంలో చాలా సందర్భాల్లో అనీమియా వ్యాధితో బాధపడుతున్న గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, కరోనా సమయంలో కూడా రక్తాన్ని అందజేయడం జరిగిందని,ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా డెంగ్యూ వ్యాధితో బాధపడే వారికి కావలసిన తెల్ల రక్త%శీ% సకాలంలో అందజేస్తూ మానవత్వాన్ని చాటడం జరుగుతుందని,యువత వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలన్నారు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలిఅత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్నవారు గాలిపెల్లి కుమార్ ను సంప్రదిస్తే తప్పకుండా సరైన సమయానికి అందించేందుకు కృషి చేస్తాం.రక్తదానంపై ఎలాంటి అపోహలు లేకుండా ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారాలి.ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడానికి ముందుకు రావాలి.ఎంతో మందికిప్రాణంపోసినవాళ్లమవుతాం. రక్తదాతలు,రక్తం అవసరం ఉన్నవాళ్లు 9959506997 సంప్రదించాలి.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

### - అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు



వేములవాడ డిసెంబర్ 6 (నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వేములవాడ డివిజన్ అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భౌతికంగా దూరమై 68 సంవత్సరాలు అవుతున్నప్పటికీ రాజ్యాంగం రూపకంగా నేటికీ జీవిస్తూనే ఉన్నారని, తన తుది శ్వాస వరకు దేశ ప్రజలకు రక్షణ కవచాన్ని అందించాలని లక్ష్యంగా నిరంతరం శ్రమించి దేశానికి రాజ్యాంగం అందించిన ప్రపంచ మేధావి గుర్తు చేసుకున్నారు, అంబేద్కర్ ఆశయాలను సాధించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, మహనీయుల ఆశయాలను సాధించుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, దుమ్మ ఆనంద్, గుండ థామస్, ఆవు నూరి ప్రభాకర్, జింక శ్రీధర్, గుర్రం తిరుపతి, సంటి మహేష్, మూల కిషోర్, సిరిగిరి శ్రీకాంత్, లింగంపల్లి కిరణ్, బొడ్డు రాములు, పిట్టల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, న్యాత మహేష్, సంటి రాజేందర్, నేదురి శ్రీకాంత్, లక్కే రవి, లక్కే దినాకర్, మ్యాకల ప్రశాంత్, మ్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ అధికారి పైనే "విచారణకై" ఫిర్యాదు...

- మహబూబాబాద్ నీటిపారుదల శాఖలో నెలకో గమ్మత్తు.
- తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మహబూబాబాద్ నీటి పారుదల శాఖలోనే ఆశ్చర్యపరిచే లీలలు.
- దాదాపు ఏడాది పాటుగా మహబూబాబాద్ లోని "నీటిపారుదల శాఖ"లో అధికారుల "అవినీతి, అక్రమాలపై" చాలా రకాల వార్తలు రావడంతో పాటు ధర్నాలు, నిరాహార దీక్షలు సైతం జరిగిన విషయం అందరికీ తెలిసిందే.
- అహ్మద్ ఖాన్ ఫిర్యాదు పై పాలకుర్తి నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు ను విచారణ అధికారిగా నియమించింది.
- 22-4-2024 నాడు విచారణ అధికారి రమేష్ బాబు విచారణ నిమిత్తం మహబూబాద్ నీటిపారుదల శాఖ ఈ కార్యాలయానికి రావడం జరిగింది.
- విచారణ అధికారిగా నియమితులైన రమేష్ ఫిర్యాదుదారుడైన అహ్మద్ ఖాన్ను స్థానిక నీటి పారుదల శాఖ కార్యాలయం నాకు పిలిపించి ఆయన నుండి మౌఖికంగా వివరాలు తెలుసుకున్నారు.
- తదుపరి నిజాం చెరువులో అక్రమంగా మెత్తడి పెంచడం, మట్టినీ తొలగించడం చూసిన ఈ ఈ రమేష్ బాబు. బిమరోసారి విచారణ కోసం పాలకుర్తి ఆఫీస్ కు రావాలని రమేష్ బాబు ఫిర్యాదు దారును కోరడం జరిగింది.
- తదుపరి ఫిర్యాదుచారుడైన అహ్మద్ ఖాన్ పాలకుర్తి లోని నీటిపారుదల ఆఫీసుకు వచ్చి తన దగ్గర ఉన్న సాక్షాధారాలతో సహా ఈ ఈ రమేష్ బాబుకు సమర్పించి సంబంధిత ఆఫీస్ కార్యాలయపు ముద్రలను కూడా వేయించుకోవడం జరిగింది.
- బాబు ఫిర్యాదు దారు తో చెప్పడం జరిగింది.
- చివరి ట్విస్ట్ ఏమిటంటే రమేష్ బాబు ఇచ్చిన విచారణ నివేదికలో సదరు ఫిర్యాదుదారుడు ఎలాంటి సాక్షాలు చూపించనందున డి ఈ ఈ కిషోర్ కుమార్ పై తప్పుడు ఆరోపణలు చేశారని తన నివేదికలో తెలిపారు.
- ఈ నివేదిక చూసి విస్తీ పోయి న అహ్మద్ ఖాన్ మరి ఒకసారి పూర్తి ఆధారంగా వరంగల్ లోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో "విచారణ అధికారిపై కూడా విచారణ జరిపించాలని," చీఫ్ ఇంజనీర్ ను కోరారు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6,( నిజం న్యూస్).మహబూబాబాద్ లోని నీటిపారుదల శాఖలో డి.ఈ.ఈ. కిషోర్ కుమార్ పై చాలా రకాలైన ఆరోపణలు రావడం, అందులో ముఖ్యంగా అక్రమంగా ఎన్ఓసీలు జారీ చేయడం, 49ఎకరాలున్న నిజాంచెరువును76 ఎకరాలుగా తప్పుడు మ్యాప్ సృష్టించి దాదాపు 150 -200 మంది చిన్న చిన్న పట్టా భూమిప్లాట్ల యజమానులకు చెందిన భూమిని ఇప్పుడు ఆ భూమి "నిజాం చెరువు"లో ఉందంటూ వారిని నానారకాలుగా ఇబ్బంది పెట్టడం లాంటివి. కిషోర్ కుమార్ వేధింపులపై,అవినీతి అక్రమాలపై వరంగల్ లోని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కి మహబూబాబాద్ కు చెందిన ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ తేదీ 20-03-2024నాడు ఫిర్యాదు చేయడం జరిగినది.ఈ ఫిర్యాదు పై చీఫ్ ఇంజనీర్ విచారణ నిమిత్తం "పాలకుర్తి నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు"ని విచారణ అధికారిగా నియమించి, డి.ఈ.ఈ. కిషోర్ పై వచ్చిన అభియోగాలపై "పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నివేదిక" అందజేయాలనికోరడంజరిగింది. ఈ విషయమై తేదీ 22-04-2024నాడు విచారణ అధికారి రమేష్ బాబు విచారణ నిమిత్తం మహబూబాబాద్ కు రావడం, ఫిర్యాదు దారుడైన అహ్మద్ ఖాన్ ను స్థానిక నీటిపారుదల శాఖ కార్యాలయానికి పిలిపించి, ఆయన నుండి మౌఖికంగా వివరాలు తెలుసుకుని,ఆతర్వాత నిజాం చెరువులోని"అక్రమంగా పెంచిన మత్తడి"ని ,అలాగే "పట్టా భూమి లో మట్టి తొలగించిన"ప్రాంతాన్ని సైతం చూడడం జరిగింది. ఈ విషయం ఫోటోలతో సహా మరునాడు దినపత్రికల్లో వార్తలు వచ్చాయి.విచారణ నిమిత్తం మరోసారి "పాలకుర్తి లోని నీటిపారుదల శాఖ కార్యాలయానికి" రావాలని, మీ వద్ద ఏమైనా" సాక్ష్యాధారాలకు సంబంధించిన పేపర్లు ఉంటే తన కార్యాలయంలో సమర్పించాలని ఫిర్యాదు దారుడిని కోరడంతో, తేదీ08ు05-2024 నాడు అహ్మద్ ఖాన్ తన దగ్గర ఉన్న దాదాపు 8 వరకు సాక్ష్యాధారాలతో ఉన్న పేపర్లు పాలకుర్తి కార్యాలయంలో ఇచ్చి "రిసీవ్డ్ కాఫీ" తీసుకోవడంతో పాటు "మిగతా కొన్ని పేపర్లపై ఆ కార్యాలయం ముద్రలు" కూడా తీసుకోవడం జరిగింది.ఆ తర్వాత విచారణ నిమిత్తం మరోసారి తేదీ20-05-2024 నాడు మరోసారి రావాలని కోరాడంతో ఆరోజు పాలకుర్తికి హాజరైన అహ్మద్ ఖాన్ తో బాటు, డి.ఈ.ఈ. కిషోర్ కుమార్ ,ఏ.ఈ.ఈ. శ్రావణి హాజరు కావడంతో దాదాపు రెండుగంటల పాటు అహ్మద్ ఖాన్ దగ్గర ఉన్న "సాక్ష్యాధారాల"తో అతని వాదనల తోపాటు ఏ.ఈ.ఈ.,డి.ఈ.ఈ.లు ముగ్గురు తమ, తమ వాదనలువినిపించడం జరిగింది.ఆ తర్వాత పై అధికారులకు ఈ విషయమై "నివేదిక"సమర్పిస్తానని ఫిర్యాదుదారుణ్ణి విచారణ అధికారి చెప్పడం జరిగింది. అయితే తేదీ 19-06-2024నాడు తమ పైఅధికారులకు"విచారణ అధికారి రమేష్ బాబు "నివేదిక సమర్పించి, ఫిర్యాదు దారుడు"ఎలాంటి సాక్ష్యాధారాలు" చూపించలేదని,డి.ఈ.ఈ. కిషోర్ కుమార్ పై అతనుచేసిన ఆరోపణలు నిరాధారమైనవని, తప్పుడు ఆరోపణలని, ఎలాంటి ఆధారాలుచూపించలేకపోయారని, పై అధికారులకు నివేదికలో పేర్కొనడం జరిగింది.ఈ "నివేదిక రిపోర్టు"అహ్మద్ ఖాన్ కు అందడంతో,ఆరోజు(08-05-2024) తాను పాలకుర్తి ఆఫీసులో ఇచ్చిన "ఆధారాలకు" సంబంధించిన పేపర్లపై "అక్కడి కార్యాలయం ముద్రలు" సైతం ఉన్నాయని, అలాంటప్పుడు "విచారణ అధికారి సాక్ష్యాధారాలు సమర్పించలేదని తప్పుడు నివేదిక ఇవ్వడం సరైనది కాదని, "తప్పు చేసిన అధికారిని ఒక విచారణ అధికారి వెనకేసుకు రావడం ఎంతవరకు సమంజసం" అంటూ, తప్పుడు నివేదిక ఇచ్చిన విచారణ అధికారి రమేష్ బాబు తో పాటు డి.ఈ. ఈ. కిషోర్ కుమార్ పై, ఇతర అధికారులపై కూడా మరోసారి విచారణ జరిపించాలని, మరోసారి చీఫ్ ఇంజనీర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఆరోజు తాను "పాలకుర్తి నీటిపారుదల శాఖ"లోసమర్పించిన కాగితాలపై అక్కడి "కార్యాలయం ముద్రలు ఉన్నటువంటి సాక్ష్యాలకు" సంబంధించిన కాగితాలను వరంగల్ లోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో తేదీ05-12-2024 నాడు అహ్మద్ ఖాన్ మరోసారి సమర్పించి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.ఒక అధికారి తప్పు చేస్తే పై అధికారులు విచారణ నిమిత్తం మరొక అధికారిని నియమిస్తే, తమ "సొంత శాఖ" వారిని కాపాడుకుంటూ అమాయకులనుఅన్యాయం చేయడానికి తప్పుడు నివేదికలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా మహబూబాబాద్ నీటిపారుదల శాఖ అధికారులపై "నిష్పక్షపాతం"గా విచారణ జరిపించి,తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులపై ఉన్న దని ఫిర్యాదు దారుడితోబాటు "తప్పుడు మ్యాప్"తో నష్టపోతున్న భూ యజమానులు సైతం ఆశాభావంతో ఉన్నా రనీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్ర టరీ తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ అహ్మద్ ఖాన్ అన్నారు.

# అన్ని మతాల సారాంశం ఒక్కటే... ఎవరు ఏ మతాన్ని నమ్మిన

### - అన్ని మతాల సారాంశం ఒక్కటేనని మనుజ్యోతి ఆశ్రమ నిర్వాహకులు లియో పాల్సీ లారీ పేర్కొన్నారు.

కరీంనగర్ డిసెంబర్06(నిజం చెపుతాం)ఒకే దేవుడు-ఒకే దేశం అనే సిద్ధాంతాన్ని అందరికీ తెలియజేసేందుకు మన జ్యోతి ఆశ్రమం నిర్వాహకుల ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని తిరునల్వేలి జిల్లాలో గల మన జ్యోతి ఆశ్రమం నిర్వాహకులు శీ లియో పాల్సీ లారీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు శ్రీమన్నారాయణ శ్రీలహరీకృష్ణ భక్త బృందంతోఆల్ ఇండియాఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున కరీంనగర్లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మన జ్యోతి ఆశ్రమం నిర్వాహకులు.లియో పాల్సీ లారీ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకే దేవుడు ఒకే దేశం అనే.సిద్ధాంతంతో ప్రపంచమంతా చాటుతున్న మన జ్యోతి ఆశ్రమం నిర్వాహకులు అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటించి శ్రీ లహరి కృష్ణ భక్తులకు ఆయన ఉపదేశం పుస్తకాలను ఉచితంగా పంచుతూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందిస్తున్నారు ప్రతి మత గ్రంథం చదివితే భేదభావాలు తొలగి సామరస్యంగా ఉండగలమన్నారు.అన్ని మతాల సారాంశం ఒక్కటేనని చెప్పేందుకు ఈ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కోరుట్ల శనిగరం.ఇల్లంతకుంట. సిరిసిల్ల. తాడీకలు గంగాధర పూడూరు కొండగట్టు జగిత్యాల చీనురు మెదకు సంగారెడ్డి ధనోర చిన్న





శంకరంపేట ఆత్మకూర్ రాజుపేట.గుర్రంపల్లి.గోదావరిఖని.కేసనపల్లి ముత్తారం అందుగుతండా నార్లాపూర్ మంచిర్యాల శ్రీరాంపూర్ బెల్లంపల్లి గ్రామాల లహరీకృష్ణభక్తులు మనుజ్యోతి ఆశ్రమ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాజన్నకు ఆదాయం పుష్కలం.. రోడ్లు మాత్రం అధ్వాన్నం

### - మాజీ సర్పంచ్, ఆలయ ధర్మకర్త, పొలాస నరేందర్

వేములవాడ డిసెంబర్ 6 (నిజం చెపుతాం)దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామీ వారిని దర్శించుకోవడానికి ఉమ్మడి రాష్ట్రాలనుండే కాకుండా ఇతర రాష్ట్రాలనుండి కూడ లక్షలాది మంది భక్తులు రాజన్న దర్శనం కొరకు విచ్చేయుదురు.అంతేకాకుండా మహాశివరాత్రి జాతరకు,శివ పార్వతుల కళ్యాణం కు,సీతారాముల వారి కళ్యాణం కే కాకుండా మరెన్నో పండుగలకు లక్షలాది మంది భక్తులు వచ్చి పోతుంటారు.ప్రతి నిత్యం వేలాదిమంది భక్తులు రాజన్న దర్శనం చేసుకుంటారు.రాజన్న దర్శనం చేసుకున్న భక్తులు ఆలయ పరిసర ప్రాంతాలలో నున్న వసతి గృహాలలో ఉండి,ఆలయానికి చెందిన షాపులలో నే కాకుండా ఇతరత్రా షాపులలో పలు వస్తువులను కొనుగోలు చేస్తారు.ఆలయ పరిసర ప్రాంతాలలో రోడ్లు చాల అధ్వాన్నంగా ఉండడం వలన ,ఈ ప్రాంతాలలో తిరిగే భక్తులకు,వాహనాలకు తీవ్ర ఇబ్బందులు కలుగుచుండెను.ముఖ్యంగా దేవాలయం ప్రధాన ముఖద్వారం ముందు ఉన్న మెట్ల నుండి అమ్మవారి కాంప్లెక్స్ మీదుగా గతంలో నున్న జగిత్యాల పాత బస్టాప్ వరకు మరియు ఆలయం మెట్ల ముందు నుండి ఉడిపి హోటల్ మీదుగా జాత్ర గ్రౌండ్ లోని టి.టి.డి.ధర్మశాల మీదుగా రెండవ బైపాస్ రోడ్డు వరకు ఉన్న సిమెంట్ రోడ్లు గుంతలు పడి,కంకరతేలడం వలన పాదచారులు ,వాహన దారులు పలు ఇబ్బందులు పడుచున్నారు.సుమారు 27 సం!!క్రితం రాజన్న ఆలయ నిధులతో ఇట్టి సిమెంట్ రోడ్ల నిర్మాణం జరిగింది.చెడిపోయిన రోడ్లకు నిధులు మంజూరు చేసి నూతనంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆలయ అధికారులను ,దేవాదాయశాఖ కమీషనర్ ని కోరుచున్నాను.శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి ఇట్టి రోడ్లకు నిధులే కాకుండా,ఆలయం చుట్టూ ఉన్న రోడ్లను బాగుచేయుటకు నిధులు మంజూరు



చేయించి,త్వరగా నిర్మాణం పనులు జరిపించాలని కోరుచున్నాను.రాజన్న భక్తులే కాకుండా,పట్టణ ప్రజలతో పాటుగా ,వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు.

# రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి కేంద్రం శుభవార్త



(నిజం చెపుతా%శీ%). రామగుండం డిసెంబర్ 6. నగరానికి ఈ ఎస్ ఐ సి ఆసుపత్రి మంజూరు!! రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలియజేసింది. రామగుండం ప్రాంతానికి ఈ ఎస్ ఐ సి ఆసుపత్రి మంజూరు చేస్తూ.. కేంద్ర%శీ% ప్రకటన జారీ చేసింది. తేదీ:21-08-2024 నాడు హైదరాబాదులో కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి, మాక్స్ క్ మాండవియా నీ, కలసి కార్మిక క్షేత్రం అయినా.. రామగుండం లో గతంలో ఈ ఎస్ ఐ సి హాస్పిటల్ మంజూరు అయ్యి, కొన్ని సమస్యల వల్ల కార్యరూపం దాల్చలేదని, వెంటనే రామగుండ ప్రాంతానికి ఈ ఎస్ ఐ సి హాస్పిటల్ మంజూరు చేయాలని కోరగా... సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రివర్యులు, తేదీ: 8- 12- 2024. తెలంగాణలో మూడు ఈ ఎస్ ఐ సి ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు, కేంద్ర సహాయ మంత్రి శోభ కర%శీ%ధ్లాజే వెల్లడించారు. రామగుండం, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో, 100 పడకలు, మహబూబ్నగర్ లో వంద పడకల ఆసుపత్రులను అప్ గ్రేడ్ చేసేందుకు... ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏడు ఆసుపత్రులు ఉన్నాయని, వాటిలో రెండు ఈ ఎస్ ఐ కార్పొరేషన్, మిగతావి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో.. కొనసాగుతున్నాయి అని అన్నారు. దీనిపట్ల కేంద్ర మంత్రివర్యులకు,కనీస వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒక దినపత్రికలో ములుగు జిల్లా కలెక్టర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలురాజు.**



ఏటూరునాగారం (ములుగు) డిసెంబర్6 నిజం చెపుతాం ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కలెక్టర్‌పై ఒక దినపత్రిక ప్రచురించిన కథనం మరియు అందులో ఉపయోగించిన అనుచితమైన వ్యాఖ్యలు మనస్సు నొప్పించే విధంగా రాసిన బాషా పదాలకు నిరసనగా ఈరోజు జిల్లా టిఎన్జివోస్, టిజివోస్ మరియు ఇతర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉదయం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అత్యవసర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ అనునిత్యం ములుగు జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాడుతూ, ఉద్యోగులతో, అధికారులతో మరియు జిల్లా ప్రజలతో అందుబాటులో ఉంటూ అభివృద్ధి పథంలో ములుగు జిల్లా అను ముందుకు నడిపిస్తున్న తరుణంలో, వార్తాపత్రిక లో రాసిన విషయాలు మా మనసును బాధించాయని జిల్లా పాలనాధికారి మీద చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఉద్యోగస్తులందరి తరపున డిమాండ్ చేశారు. భాషను వాడుతున్న ఆ పత్రిక విలేకరిపైన క్రిమినల్ కేసులు చట్టాపరమైన కేసులు పెట్టాలని మరియు భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆరు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి, ఎ.రాజ్ కుమార్ ఏవో, తాసిల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో ఆర్ రామకృష్ణ, టీజీవో జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడిచైతన్య, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, ఏ కుమారస్వామి ఉపాధ్యక్షులు, యుగంధర్ రెడ్డి శ్రీధర్ రావు, మేఘన, శ్రీవాణి, సౌమ్య రెడ్డి, సింధుజ , జేసింత, ప్రియదర్శని, సునీల్ కుమార్ రాంగోపాల్, రఘు పరం సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 6 నిజం చెప్పుతా%శీ% వరంగల్ సంగెం మండల కేంద్రంలో భారత రాజ్యాంగం నిర్మత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూస్మరించుకొని ఆశయాలను పూర్తిగా తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాల గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లను పొందుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మేటుపెల్లి రమేష్ అచ్చ నాగరాజు జనగం రమేష్ గుమ్మడి హరిబాబు గుండేటి రాజకుమార్ ఆగపాటి రామకృష్ణ గుండెటి శ్రీకర్ అప్పల కవిత యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి




ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మల్లంపల్లి ,పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు ఆకస్మిక తనకి చేశారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వారికి, అర్హులైన వారందరికీ, సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లో లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం చేస్తే, శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. అటు తరువాత అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి సాం మరియు మామ్ పిల్లల గురించి ఆరా తీసి అంగన్వాడి పిల్లలకు బాలా మృతం వంటి పోషకాహార ఆహారాన్ని అందించాలని, పోషకాహార ప్రాముఖ్యతపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతులైన పిల్లలుగా తీర్చిదిద్దాలని అంగన్వాడి టీచర్లు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. శ్రీకాంత్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. ప్రసాద్, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవం



**- జిల్లా నాయకులు హనుమకొండ సంజీవ**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 6(నిజం న్యూస్డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దినోత్సవం సందర్భంగా కులవేక్షిత వ్యతిరేక పోరాట కమిటీ జిల్లా నాయకులు హనుమకొండ సంజీవ ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ 68వర్ధంతి వర్ధంతిని పురస్కరించుకొని మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానం ప్రదర్శిస్తున్నది మనువాదాన్ని ప్రోత్సహిస్తున్నది దళిత జాతీయ విధానాన్ని అవమానపరుస్తున్నది కావున ప్రజలందరూ పెద్ద ఎత్తున బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొని జాతీయ యావత్తు దళిత వర్గాలు అందరూ చైతన్య పడాల్సిన అవసరం ఉందని తెలియపరిచారు కుల వివక్షత వ్యతిరేక పోరాట సమితి కుల నిర్మూలనకు వివక్షత వ్యతిరేకానికి ముందడుగు వేస్తూ ప్రజల మధ్యలో నిలుస్తామని అన్ని కులాలకు అన్ని మతాలకు అన్ని వర్గాలకు స్వేచ్ఛ సమానత్వం కావాలనేటువంటి భావజాలంతో అంబేద్కర్ ఆశయాలతో మేము పనిచేస్తామని తెలియపరిచినారు.... అలాగే ఈ కార్యక్రమంలో ఉద్దేశించి నర్సంపేట టౌన్ కార్యదర్శి సింగర్ బాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ వర్ధంతి ఆశయాలను నిత్యం ప్రజల మధ్యలో నిలువ నిలిచే విధంగా కులవిక్ష వ్యతిరేక పోరాట కమిటీ పని చేస్తుందని అలాగే జాతి వివక్షత కుల వివక్షత మత ద్వేషం మతతత్వంతో దేశంలో బిజెపి పార్టీ మతతత్వ విధానాన్ని చాటుతున్నది దానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ కుల వివక్షత వ్యతిరేక పోరాట సమితి కుల నిర్మూలనకు కుల వివక్షతకు వ్యతిరేకంగా ప్రజల మధ్యలో నిలిచి పనిచేస్తామని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నీ స్ఫూర్తిగా తీసుకొని తన ఆశయాలకు తన లక్ష్యాలు కణం అనుకూలంగా జాతిని ఐక్యత పరిచి మేము ముందు తరానికి తీసుకు వెళ్లే ప్రయత్నంలో ప్రజల మధ్యలో పనిచేస్తామని ఈ కార్యక్రమంలో తను తెలియపరిచినారు... ఈ కార్యక్రమంలో జన్ను రమేష్ సదిరం రాజు, రమ అనిత జంపయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

# అట్టడుగు వర్గాల ఐక్యత కోసం సామాజిక ఉద్యమాలు

**- అంబేద్కర్ 68వ వర్ధంతి సభలో, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6, ( నిజం న్యూస్)భూములు జాతీయకరణ కావాలని పారిశ్రామిక రంగంలో స్త్రీలకు యాజమాన్య వాటా దక్కాలని 1948లో కార్మిక హక్కుల చట్టాల కోసం పార్లమెంటు చట్టసభలో పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో అట్టడుగు వర్గాల హక్కుల కోసం దేశంలో సామాజిక న్యాయం దక్కేదాకా ఉద్యమించాలని కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. శుక్రవారం మహబూబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక పెరమండ్ల జగన్నాథనం భవనంలో అంబేద్కర్ వర్ధంతి కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కె వి పి ఎస్ నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో రామ్మూర్తి మాట్లాడుతూ 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఈ దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీలు సామాజిక న్యాయం కోసం కృషి చేయలేదని ఆరోపించారు. ఇన్నేళ్ల కాలంలో ముస్లింలు, క్రైస్తవులు దేశ ప్రధానులు కాలేదని అందరూ హిందువులే ఉన్నారని నాటి నుండి నేటి వరకు వారే పాలిస్తున్నారని అయినా అట్టడుగు వర్గాల బతుకులో ఎందుకు మార్పు జరగలేదని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ దేశంలో అట్టడుగు వర్గాల ఐక్యత లేకుండా మాల ,మాదిగల మధ్య చర్చి పెట్టడం వారిద్దరిని రెచ్చగొట్టడం మనువాదుల సంస్కృతిగా మారిందన్నారు. భారతదేశంలో మణిపూర్ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా రెండు జాతుల మధ్య తలెతిన వివాదాన్ని పరిష్కరించలేక ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కానీ బంగ్లాదేశ్ హిందువులపై దాడులు జరిగితే భారతదేశంలో మనువాదులు బందుకు పిలుపునిచ్చారని ఆరోపించారు. విశాల భారత దేశంలో అందరినీ ఐక్యం చేసి సామాజిక ఉద్యమ సాధన కోసం చివరిదాకా పోరాటం చేయటమే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. రానున్న కాలంలో సామాజిక ఉద్యమాల సాధన కోసం కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, జిల్లా నాయకులు మందుల మహేందర్, దర్గయ్య, మచ్చ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 6 నిజం చెప్పుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి ధూపకుంట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ సమాజంలో ధూపిడికి అన్యాయాలకు బలైపోతున్న అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని ఉన్నారు. రాజ్యాంగ రూప శిల్పియే కాకుండా సామాజిక సమరసానికి అజారమరమైన ఛాంపియన్గా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సింగారపు రాజేష్ వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎల్లాపురం భరత్ 17వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండె కారి రవి ప్రణయ్ యాదగిరి బర్గెల రాజేష్ బొజ్జ విన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరాస్మరణీయం

**- అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది**

**- మహనీయుడీ ఆశయాలు కొనసాగిస్తాం.. ఎంమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి..**



తొర్రూరు డిసెంబర్ 06 (నిజం చెప్పుతాం)బినేడు తోరూర్ పట్టణంలోని.. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ???? వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. బిబాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే అన్నారు, సామాజిక అసమానతలు రూపుమాపేందుకు తన జీవితాంతం పోరాడారని తెలిపారు,దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందని అన్నారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలోబి బిప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, వివిధ కులసంఘ నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి వేడుకలు



మహాదేవపూర్(భూపాలపల్లి) డిసెంబర్ 06 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, సూరారం చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద, శుక్రవారం రోజున అంబేద్కర్ గారి 68 వ వర్ధంతిని తూడిచెర్ల దుర్గయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కి ముఖ్య అతిథులుగా జయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్ హాజరై అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తూడిచెర్ల దుర్గయ్య మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, భారతదేశంలో ఓటు హక్కును అందరికీ కల్పించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, హిందూ కోడ్ బిల్లు తీసుకొచ్చి మహిళలందరికీ సమాన హక్కులు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించిన గొప్ప మహానుభావులు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం బాల మల్లు, బందెల కిష్టయ్య, పొట్లపల్లి రవికుమార్, తలారి రవిసాగర్, మీసాల రాములు, జిల్లేల సమ్మయ్య, పూల్యాల వెంకటేష్, చేన్నూరి రాజబాపు, కోయ్యల రాజబాపు మరియు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బీజేపీ బైక్ ర్యాలీ



తొర్రూరు డిసెంబర్ 06 (నిజం చెప్పుతాం) కాంగ్రెస్ ఏడాది పాలనా వైఫల్యాలపై బీజేపీ ఆధ్వర్యంలో తొర్రూరు నుండి పాలకుర్తి వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కి ఏడాది కావస్తున్నా ఈనాటికీ హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని, అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని అభాసుపాలు అవుతోందని ఎద్దేవా చేశారు. పించన్లు ,నిరుద్యోగ భృతి,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు 2500/, రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు 12000/,యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు వంటి అనేక ఉచిత హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ప్రజాపాలన విజయోత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అని తెలిపారు. ప్రజా పాలనా కాదు ఇది ముమ్మాటికీ ప్రజా కంఠక పాలనా అని, 6గ్యారెంటీలు-66 మోసాలు పేరుతో బీజేపీ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఛార్జీషీట్,నిరసన ర్యాలీలు, బహిరంగ సభ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈబైక్ ర్యాలీ లో బీజేపీ నాయకులు రచ్చ కుమార్,గట్టు రాంబాబు, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్,కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్, కొండ యాకన్న, నడిగడ్డ సందీప్, భాస్కర్ నాయక్, నిమ్మల సంపత్,శివ గణేష్,ఉదయ్, విశాల్, సురేష్,సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్లు కాకుండా.. "ఖని" వన్ టౌన్ పోలీసుల చర్యలు



రామగుండం డిసెంబర్ 6. (నిజం చెపుతాం) గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో.. రోడ్ యాక్సిడెంట్లు నిర్మూలించడం కోసం గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు నడుం బిగించారు. ముఖ్యంగా.. రాజీవ్ రహదారి పైన జరుగుతున్న రోడ్ యాక్సిడెంట్లను కంట్రోల్ చేయడం కోసం, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా లైటింగ్, స్పీడ్ బ్రేకర్, లారీల వేగాన్ని అదుపు చేయడం, స్టాపర్ సరైన్ చేయడం, సిగ్నల్స్ పెట్టడం, రేడియం స్టిక్కర్లు అంటించడం వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా.. గోదావరిఖని బస్టాండ్ నుండి, మంతిని కి వెళ్లే రూట్ లో.. మిలీనియం కోటర్స్ దగ్గర ఉన్న జంక్షన్, స్పీడ్ బ్రేకర్స్, స్టాపర్స్, లైటింగ్ అరెంజ్ చేయడం జరిగింది. సహకరించిన హెచ్.కె. ఆర్. వారిని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి వారిని అభినందిస్తూ.. కృతజ్ఞతలు తెలియజేశారు. ఎవరైతే రోడ్డు యూజర్స్ ఉన్నారో ,అట్టి సిగ్నల్స్ ను పాటిస్తూ.. స్టాపర్చుని చోట నెమ్మదిగా వెళుతూ.. ఎటువంటి ఆక్సిడెంట్లకు, లోను కాకుండా.. మీ గమ్యాన్ని, చేరుకోవాలని ఆశిస్తూ ...ఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# రాపెల్లికోట లో సెమీ క్రిస్మస్, మరియు ప్రార్ధన మందిరం 17వ వార్షికోత్సవ వేడుకలు



మహాదేవపూర్ (భూపాలపల్లి) డిసెంబర్ 06(నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, రాపల్లి కోట గ్రామంలో, యేసు ప్రేమించుచున్నాడు ప్రార్ధనా మందిరాల లో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ వారి ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసుకుని గిఫ్ట్స్ పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులు పాల్ విగ్, మరియు కెరోలిన్ విగ్ పాల్గొని వాక్య సందేశం అందించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్స్ లూకా, ఆదాము, కల్వరి, కైలాస్ సత్యం, మరియు సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ బీజేపీ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 06 ( నిజం చెపుతాం ) : - భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారి అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి ... బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా లింగంపల్లి డివిజన్ , మసీద్ బండ చౌరస్తా లోని డా.బి.ఆర్. అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని,భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబేద్కర్ అని,ముఖ్యంగా యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. మనిషి మనిషిగా గౌరవించే కుల రహిత మానవ సమాజాన్ని నిర్మించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. ఆర్థికవేత్త, న్యాయ కోవిందుడు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర దారి, అంటరానితనం, వివక్షాలపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ్ ,బాలరాజు, రాము ,ప్రశాంత్, చింటు, వినోద్ ,బీజేపీ నాయకులు సదానంద్ యాదవ్, ఆంజనేయులు సాగర్, రాజు , పద్మ, కుమార్



యాదవ్, శ్రీకాంత్, నరసింహ, కరణ్, సహదేవ్, పరమేశ్ మరియు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రహమత్ నగర్ డివిజన్ లో 68వ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నివాళు లర్పించిన సిఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ డిసెంబర్ 06(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రహ్మత్ నగర్ సర్కిల్ కార్మిక నగర్ సర్కిల్ ఎస్పీఆర్ సర్కిల్ రాజీవ్ గాంధీ సర్కిల్‌లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు భారత రాజ్యాంగ పితామహుడికి నివాళులు అర్పించేందుకు దళిత నేతలు కాంగ్రెస్ కార్యకర్తలు సహా ప్రముఖులు తరలివచ్చారు కార్పొరేటర్ సిఎన్ రెడ్డి తన ప్రసంగంలో డాక్టర్ అంబేద్కర్ దార్శనికత యొక్క ప్రాముఖ్యతను పౌరులందరికీ సమాన హక్కులు కల్పించడానికి ఆయన ఎనలేని కృషిని చేశారు అని చెప్పారు అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమాన సమాజం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు స్థానికులు పాల్గొని డాక్టర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించి ఆయన ఆశయాలకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

## సరసమైన ధరలో నాణ్యమైన ఆహారం సీఎన్ రెడ్డి రూ. 5 భోజన పథకాన్ని సమీక్షించారు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 06(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి రూ. 5 సబ్సిడీ భోజన%శీ% అందిస్తున్న కేంద్రాల ఆహార నాణ్యతను పరిశీలించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆధ్వర్యంలో భోజన పథకం అమలవుతోంది ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేసిన కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని కేంద్రాల్లో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ లో దిన కూలి చేసే కార్మికులు ఎక్కువ ఉన్నందున ఎస్పీఆర్ హిల్స్ లో త్వరలో ఐదు రూపాయల భోజనం సెంటర్ ని ప్రారంభిస్తామని తెలిపారు రూ. 5 భోజన కార్యక్రమం అనేది పట్టణ పేదలకు సరసమైన పౌష్టికాహార భోజనం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమం జీహెచ్ఎంసీ సహకారంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతోంది హరే రామ హరే కృష్ణ స్పాన్సర్ చేయబడింది ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కార్పొరేటర్ సిఎన్ రెడ్డి కృషిని అభినందించారు.

## శారీరక వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ



జూబ్లీహిల్స్ డిసెంబర్ 06(నిజం చెపుతాం న్యూస్)ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సిఎన్ రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిఎన్ రెడ్డి శారీరక వికలాంగులకు వీల్ చైర్‌లను పంపిణీ చేసి వారి సాధికారత సమగ్రతను ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకట కృష్ణ జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు వైకల్యాలున్న వ్యక్తులకు మద్దతు ఇవ్వడం సాధికారత కల్పించడం సమాజంలో వారి సమాన భాగస్వామ్యాన్ని నిర్ధారించడం కోసం జీహెచ్ఎంసీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ చొరవ భాగం.

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టుకు నిరసన



అంబర్పేట్: డిసెంబర్06( నిజం చెప్పుతాం) పోలీసులు కార్పొరేటర్ ని హౌస్ అరెస్టు చేయడం జరిగింది, కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ హామీలను అమలుచేయాలని ప్రశ్నించినందుకు అక్రమ అరెస్టులు చేస్తున్నారని ధ్వజమెత్తారు కార్పొరేటర్ గృహనిర్బంధాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకులు,మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్,షనూర్, రఫిక్,యూసుఫ్ బాబా,జమీల్,సంతోష్ చారి, మహిళా నాయకులు లతా, సునీత,షాహిన్ బేగం,విజయ నాయక్,శారద,లక్ష్మి, రాజమణి,మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి



శేరిలింగంపల్లి,డిసెంబర్ 06(నిజం చెపుతాం ):- భారత రాజ్యాంగ నిర్మాత,అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆవరణంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.కార్యక్రమంలో మండలి చైర్మన్, పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు.

# వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా రావు గృహ నిర్బంధం

జూబ్లీహిల్స్ డిసెంబర్ 06(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగల్ రావు నగర్ డివిజన్ అక్రమ అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చలో ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనకు పిలుపునిచ్చిన సందర్భంగా నిరసన కార్యక్రమనికి వెళ్లకుండా వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా రావు గృహ నిర్బంధం చేయడం జరిగింది ఇందిరాగాంధీ హయాంలో భారత ప్రభుత్వం తీవ్ర సంక్షోభాన్ని చవిచూసింది 1975లో ఎమర్జెన్సీ విధించడం వల్ల ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలను అరెస్టు చేయడం నిర్బంధించడం వంటి మానవ హక్కుల ఉల్లంఘనలు విస్తృతంగా జరిగాయి ఎమర్జెన్సీ రాజ్యాంగ విరుద్ధమైన అప్రజాస్వామిక చర్యలతో గుర్తించబడింది పౌర హక్కులను నిలిపివేయడం పత్రికా సెన్సార్‌షిప్ ప్రతిపక్ష నాయకుల అరెస్టు తో సహా జయప్రకాష్ నారాయణ్ మొరార్జీ దేశాయ్ సహా చాలా మంది ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి విచారణ లేకుండా నిర్బంధించారు వ్యతిరేకత భిన్నాభిప్రాయాలను అణిచివేసేందుకు పోలీసు బలగాలను కూడా దుర్వినియోగం చేశారు మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ కింద చాలా మందిని అరెస్టు చేసి నిర్బంధించారు ఇటీవలి కాలంలో వ్యతిరేకత భిన్నాభిప్రాయాలను అణిచివేసేందుకు పోలీసులు ఇలాంటి వ్యూహాలను ప్రయోగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తమ నాయకులను కార్యకర్తలను పోలీసులు నిర్బందించారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది రాష్ట్రంలో నేరాలు అక్రమాల సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆ పార్టీ ఆరోపించింది వ్యతిరేకత అసమ్మతిని అణచివేయడం కంటే ఈ సమస్యల పరిష్కారంపై పోలీసులు దృష్టి సారించాలని పార్టీ డిమాండ్ చేసింది ముగింపులో ఇందిరా గాంధీ పాలన అనుభవం నియంత్రణ లేని అధికారం వ్యతిరేకత అసమ్మతిని అణచివేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఒక హెచ్చరిక పోలీసులు ప్రభుత్వం పౌరులు ప్రతిపక్ష నాయకుల హక్కులను గౌరవించడం రాష్ట్రం ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టడం చాలా అవసరం.



## ఆరోగ్య కేంద్రాలలో మొక్కలను నాటిన పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్...

### - రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు వేడుకలు...

గండిపేట్, డిసెంబర్ 6 (నిజం చెపుతాం): రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పుట్టినరోజు పురస్కరించుకొని, పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాలలో మొక్కలు నాటి మంత్రి పుట్టినరోజును హరిత పండుగగా నిర్వహించారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్స్, వైద్య ఆరోగ్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు అన్ని కేంద్రాలను హరితమయం చేయడం ద్వారా, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొనడం లో



ఆనందంగా ఉందని తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక (టి పి హెచ్ డిఏ) అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి నివాళులు అర్పించారు బి ఆర్ ఎస్ నాయకులు



జూబ్లీహిల్స్ డిసెంబర్ 06(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం యుసుగూడ డివిజన్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు యూసఫ్‌గూడలోని అంబేద్కర్ విగ్రహాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్పొరేటర్ బి. రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాదాసు వేణు గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఐలపాక నర్సింగ్ దాస్ సహా వివిధ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ అంబేద్కర్ అవిశ్రాంత కృషిని సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న తిరుగులేని నిబద్ధతను వక్తలు గుర్తు చేసుకున్నారు మరింత సమానమైన సమాజాన్ని సృష్టించేందుకు ఆయన అడుగుజాడల్లో నడవడం యొక్క ప్రాముఖ్యతను వారు నొక్కిచెప్పారు డాక్టర్ అంబేద్కర్ యొక్క వారసత్వానికి నివాళులర్పించడం సమానత్వం న్యాయం యొక్క విలువలను నిలబెట్టడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించడంతో కార్యక్రమం ముగిసింది.

## గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే పెట్రోల్ పంపు నిర్మాణం ఎలా

మాడ్గుల డిసెంబర్ 06 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో ఆమనగల్ - చారగొండ ప్రధాన రహదారి పక్కన అనుమతులు లేకుండ గత రెండు నెలల నుండి భారత్ పెట్రోల్ పంపు నిర్మాణం పనులు చేపడుతున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా బంకు నిర్మాణం చేసే స్థలం సర్వే నెంబర్ 1187/2/2లో0.05 గుంటలు ,1188/2/2లో 0.05 గుంటలు నాలా కన్వెన్షన్ చేయించి నిర్మాణం మాత్రం 1188/2/2లో అధిక మొత్తంలో నిర్మాణం చేపడుతున్నట్టు గ్రామస్తుల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ చూపి నిర్మాణం చేపట్టే స్థలాన్ని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.పలు రకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న పెట్రోల్ పంపు



నిర్వాకులపై సంబంధిత అధికారులు చర్య తీసుకుని పెట్రోల్ పంపు నిర్మాణ పనులు నిలిపేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శేర్లింగంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ గా మహమ్మద్ ముక్రం గెలుపు...



శేరిలింగంపల్లి,డిసెంబర్ 06 ( నిజం చెపుతాం ) : - ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి ఇండియన్ యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ గా మహమ్మద్ ముక్రం గెలుపొందాడు, ఈ సందర్భంగా మహమ్మద్ ముక్రం మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి తనకు సహకరించిన పార్టీ కార్యకర్తలు, యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని పేర్కొన్నారు. అలాగే, నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థులకు వీలైనంత మేరకు ఆర్థిక సాయం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ పదవి ద్వారా వచ్చిన అవకాశంతో యువత, నియోజకవర్గ ప్రజల బాగు కోసం పనిచేసేలా ముందుకెళ్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బి ఆర్ ఎస్ నాయకుల హౌస్ అరెస్ట్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 6 ( నిజం చెబుతాం)రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు, నిర్బంధాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇది నీ నిరంకుశ, నియంతృత్వ పాలనకు నిలువుటద్దం. ఒకవైపు ప్రజా పాలన విజయోత్సవాలు అని ప్రచారం చేసుకుంటూ, మరోవైపు రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని ప్రకటించావు.మీ అప్రజాస్వామిక విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వైఖరిని చూసి హైదరాబాద్ నడిగడ్డ పై ఉన్న అంబేద్కర్ సైతం నివ్వెరపోతున్నడు.అదుపులోకి తీసుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.అరెస్ట్ ఐన వారిలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, శివ, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 30 సంవత్సరాల సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరించాము

### - కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్డిసెంబర్ 6(నిజం చెబుతాం)నాచారం ఓల్డ్ విలేజ్లో 54 లక్షల రూపాయలు వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. నాచారం ఓల్డ్ విలేజ్ కు ఎందరో ప్రజాప్రతినిధులు వచ్చారు కానీ భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయించలేకపోయారు అలాంటిది కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు కోటి రూపాయలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయించినందుకు అలాగే మంచినీటి సమస్యలు లో డ్రైజర్ సమస్యలు అన్నింటిని పరిష్కరించి ఈరోజు 54 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తున్నందుకు ఎమ్మెల్యే కు కార్పోరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ ఏ ఈ కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ స్థానిక బారాసా నాయకులు కార్యకర్తలు నాచారం ఓల్డ్ విలేజ్ ప్రజలు సీనియర్ సిటిజన్స్ పాల్గొనడం జరిగింది.

